క్లుప్తంగా

భక్తులకు వసతులు కల్పించాలి

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో దేవాదాయశాఖ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని పీపీఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నర్సయ్య విజ్ఞప్తి చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు. బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక బస్సులు నడపాలని కోరారు.

సూర్యక్షేత్రం సందర్శన



సూర్యక్షేత్రం వద్ద విద్యార్థులు

అర్వపల్లి : తిమ్మాపురంలోని సూర్యక్షేత్రాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్ఎంటీ పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనగా సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా క్షేత్రంలో పూజలు చేశారు. సూర్యక్షేత్ర ప్రాముఖ్యతను క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పగడాల ఉపేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పగడాల శ్రీలత, ఉపాధ్యాయులు రేపాల వాసవి, విజయలక్ష్మి, నిహారిక, రమణ, ఎలీష, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్యాపేట పట్టణ అధ్యక్షుడిగా శివ వెంకన్న

భానుపురి : గౌడ జన హక్కుల పోరాట సమితి సూర్యాపేట పట్టణ అధ్యక్షుడిగా శిగ వెంకన్న ఎన్నికయ్యారు. ఆదివారం నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం జిల్లా అధ్యక్షుడు చిత్తలూరి నారాయణగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చొగాని శ్రీనివాస్‌గౌడ్, అధికార ప్రతినిధి చొగాని వెంకటేశ్వర్లు గౌడ్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, సూర్యాపేట డివిజన్ సంయుక్త కార్యదర్శి కట్టంగూర్ లక్ష్మయ్య గౌడ్, కోశాధికారి శిగ ఉప్పలయ్య గౌడ్, చివ్వెంల మండల అధ్యక్షుడు శిగ జానయ్య గౌడ, గౌడ పెద్దలు శిగ నర్సయ్య గౌడ్, శిగ పెద్ద సైదులు గౌడ్, శిగ వెంకన్న గౌడ్, శిగ లక్ష్మయ్య గౌడ్ పాల్గొన్నారు.

తిమ్మాపురంలో కార్డన్ సెర్చ్

అర్వపల్లి : గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూర్యాపేట డీఎస్పీ పి. నాగభూషణం కోరారు. ఆదివారం రాత్రి తిమ్మాపురం గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించి సరైన పత్రాలు లేని 28 ద్విచక్రవాహనాలు, 3 ఆటోలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం సీఐ రాజేష్, ఎస్ఐ అంజిరెడ్డి, సర్కిల్‌పరిధిలోని ఎస్ఐలు, డివిజన్ పరిధిలోని పోలీసులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నూతనకల్ : గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల కేంద్రంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు జటంగి లింగయ్య మాట్లాడారు. గొర్రెల, మేకల పెంపకందారుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందాల శంకర్‌రెడ్డి, గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం నాయకులు భయ్యా రవి, రవీందర్ యాదవ్, వేల్పుల రాంమల్లు, బొల్క చంద్రయ్య, మెంతబోయిన దేవలింగం, ఉప్పుల రమేష్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవం



బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న చైర్‌పర్సన్

తిరుమలగిరి : మండల పరిధిలోని మాలిపురం గ్రామంలో బొడ్రాయి మొదటి వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు బొడ్రాయికి బోనాలు సమర్పించి జలాభిషేకం నిర్వహించారు. వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుదురుపాక శ్రీలతరాములు, కేశిడి సరళాయాదవరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి



మందులు అందిస్తున్న జిల్లా పశువైద్యాధికారి

మద్దిరాల : పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. గోరెంట్లలో నిర్వహించిన పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరంలో సోమవారం ఆయన మాట్లాడారు. 68 పశువులను పరిశీలించి చికిత్స అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ దామెర్ల వెంకన్న, మండల పశువైద్యాధికారి అసిఫా, డాక్టర్ నరేష్, ప్రమీలా పాల్గొన్నారు.

మహాత్ముడి మార్గంలో పయనిద్దాం



తిరుమలగిరి : గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



అర్వపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ రేణుక

భానుపురి : జాతిపిత మహాత్మాగాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మాశెట్టి అనంతరాములు అన్నారు. సోమవారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లాకేంద్రంలోని గాంధీ విగ్రహానికి సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక జనరల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు రాజా, ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మీలా వంశీ, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు వెంపటి సురేష్, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, జిల్లా టీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు మీలా వాసుదేవ్, గుండా రమేష్, కలకోట లక్ష్మయ్య, గోపారపు రాజు, దేవరశెట్టి సత్యనారాయణ, బిక్కుమల్ల కృష్ణ పాల్గొన్నారు.

తిరుమలగిరి : జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో, కస్తూరిబాగాంధీ పాఠశాలలో, మండల పరిషత్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనిరాజశేఖర్ నివాళులర్పించారు. కస్తూరిబాగాంధీ పాఠశాలలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైద్యాధికారి మల్లెల వందన, సీహెచ్ఓ బిచ్చునాయక్, ప్రిన్సిపాల్ సుష్మిత, శ్రీలత, సుశీల పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయసాధనకు కృషి చేయాలి

తుంగతుర్తి : గాంధీజీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ నాగు నాయక్ అన్నారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు కుష్ఠువ్యాధిపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పుల్లయ్య, గణేష్, మధూకర్, స్రవంతి, హెచ్ఈఓ సముద్రాల సూరి, వైద్యసిబ్బంది భారతి, యాదగిరి, సోమయ్య, చారి పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం వైద్యశాఖ ఆధ్వర్యంలో కుష్ఠువ్యాధి నివారణ కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా రాజకీయ చైర్మన్ తాటికొండ సీతయ్య, మండల అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్, సత్యనారాయణ, బండారు వినయ్, వీణ, సూర్యకళ, నాగన్న, వెంకన్న, సంతోష్, దయాకర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు నర్సింహరాజు, నవీన్, ఏపీఓ ఉపేందర్, ఏపీఎం మల్లేష్, ఈసీ నగేష్, సీఓలు బి. సుధీర్‌రెడ్డి, రాజన్‌రెడ్డి పాల్గొన్నారు.



తుంగతుర్తిలో ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు



భానుపురి : గాంధీ విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడుతున్న నాయకులు



తిరుమలగిరి : కస్తూరిబాగాంధీ పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

కరెంట్ కోతలు ఎత్తివేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నూతనకల్ : అప్రకటిత విద్యుత్ కోతలను ఎత్తివేయాలని కోరుతూ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం ఎదుట తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందాల శంకర్‌రెడ్డి మాట్లాడారు. వ్యవసాయ రంగానికి సరఫరా చేసే విద్యుత్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. ఫలితంగా రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రాత్రివేళల్లో బావుల దగ్గర నిద్రించాల్సి వస్తోందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వం ప్రకటించిన విధంగా 24గంటలు విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. ఈ మేరకు లైన్ ఇన్‌స్పెక్టర్ తొట్ల వెంకన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కూసు సైదులు, బాలగాని సోమయ్య, సామ వెంకట్‌రెడ్డి, బత్తుల తిరుమలేష్, ఉప్పుల రమేష్, ఎర్ర ఉప్పల్‌రెడ్డి, జటంగి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి



రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం, తదితరులు

పెన్‌పహాడ్ : గ్రామాల అభివృధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. సోమవారం తంగెళ్లగూడెం గ్రామంలోని తంగెళ్లగూడెం–గణపవరం రోడ్డుకు సంబంధించి డీఎంఎఫ్‌టీ నిధులు రూ. 8లక్షల వ్యయంతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు లింకురోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, సర్పంచ్‌లు బాదె ఈశ్వరమ్మధర్మయ్య, పరెడ్డి సీతారాంరెడ్డి, ఉపసర్పంచ్ దేశగాని శ్రీనివాస్‌గౌడ్, అనంతుల శ్రీనివాస్‌గౌడ్, నరేష్, భిక్షం, సంతోష్, కోటేష్, కాశయ్య, వీరస్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జాతర పోస్టర్ ఆవిష్కరణ

మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలోని శ్రీ లక్ష్మీతిరుపతమ్మగోపయ్య స్వాముల జాతర పోస్టర్‌ను ఎంపీపీ నెమ్మాది భిక్షం సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, గుర్రం అమృతారెడ్డి, అనంతుల శ్రీనివాస్‌గౌడ్, పోతుగంటి మల్లిఖార్జున్, దేశగాని శ్రీనివాస్, బాదె ధర్మయ్య, జాల సైదులు, గొబ్బి రమేష్, చినపంగి తిరపతయ్య, మరిపెల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని తంగెళ్లగూడెం గ్రామంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్‌గౌడ్ రూ.10వేల విరాళం ప్రకటించారు. ఆ నగదును సోమవారం దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, దేశగాని శ్రీనివాస్‌గౌడ్, నరేష్, భిక్షం, సంతోష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

అర్వపల్లి : అర్వపల్లిలోని కేజీబీవీలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖమంత్రిగా అంజలి, కలెక్టర్‌గా బి. ఐశ్వర్య, జీసీడీఓగా నందిని, డీఈఓగా కావ్య, ఎంపీపీగా జ్యోతి, జెడ్పీటీసీగా కీర్తన, ఎంఈఓగా ఉమాదేవి, ప్రత్యేక అధికారిగా వాసవి పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ జి. నాగరాణి, సీఆర్‌టీలు విజయశ్రీ, రాధిక, స్వప్న, రేణుక, భవాని, అరుణ, ఇంద్రజ్యోతి, సునీత, సరిత, స్వాతి, లలిత తదితరులు పాల్గొన్నారు.

జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలి



మాట్లాడుతున్న భారి అశోక్

చివ్వెంల: శ్రీలింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలని టీఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భారి అశోక్, తగుళ్ల జనార్దన్ అన్నారు. సోమవారం వారు ఆలయం ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడారు. జాతరకు సీఎం కేసీఆర్ రావాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగే 5వ జాతర ఇది అన్నారు. జాతర అభివృద్ధికి కోట్ల రూపాయలు ఇస్తున్నా అభివృద్ధి మాత్రం అంతంత మాత్రమే అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోలా కర్ణాకర్, సూరి, పరాల సాయి, రాహుల్, మహేష్, అరవిందు, మహేష్, శ్రీకాంత్, అంజి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో కాంగ్రెస్ నాయకుల పూజలు



అర్వపల్లి : శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు



తిరుమలగిరి : సాయిబాబా ఆలయంలో..

అర్వపల్లి : భారత్ జోడోయాత్ర విజయవంతం కావడాన్ని పురస్కరించుకొని సోమవారం అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్ గౌడ్, దాసరి సోమయ్య, బింగి కృష్ణమూర్తి, ఎస్‌కె. అమీనుద్దీన్, సోమయ్య, నర్సింగ కృష్ణమూర్తి, రమేష్, కమటం రాజు, బాబురావు పాల్గొన్నారు.

తిరుమలగిరి : అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతం అయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం, మసీదు, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, నాయకులు అమరేందర్‌రెడ్డి, దానయ్య, ఎండీ.హఫీజ్, జమ్మిలాల్, భాస్కర్ పాల్గొన్నారు.

దండు మైసమ్మ ఆలయంలో పూజలు

ఆత్మకూర్ (ఎస్) : కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర విజయవంతంగా ముగిసిన సందర్భంగా ఏఐసీసీ పిలుపు మేరకు నెమ్మికల్ దండు మైసమ్మ తల్లి ఆలయంలో ఆ పార్టీ నాయకులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, చివ్వెంల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి నాగుల వాసు, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, జమాండ్ల సత్యనారాయణ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు పచ్చిపాల వెంకన్న పాల్గొన్నారు.

నాగారం : ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సోమవారం శాంతినగర్‌లోని మహ్మదీయ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్యయాదవ్, నాయకులు యల్మకంటి సోమన్న, ఈదుల రమేష్‌చంద్ర, వెంకట్‌రెడ్డి, పంది శ్రీనివాస్, బండగొర్ల కుమారస్వామి, ఆకుల శ్రీనివాస్, చంద్రయ్య, మంగదుడ్ల దశరథ పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు..

రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతంగా ముగిసిన సందర్భంగా ఫణిగిరి శివాలయంలో సోమవారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాతి పద్మవీరమల్లుగౌడ్, రాంరెడ్డి, వెంకన్న, అవిలయ్య, ఎర్ర సత్తయ్య, కర్ణాకర్, రవి, రామయ్య, రమేష్, జనార్దన్ పాల్గొన్నారు.



ఆత్మకూర్ (ఎస్) : దండు మైసమ్మ ఆలయంలో..



నాగారం : శాంతినగర్ మసీదులో ప్రార్థనలు..

బీఆర్ఎస్‌కు మద్దతుగా ప్రజలు ఏకం కావాలి



సూర్యాపేట రూరల్ : మందుల కిట్లు అందజేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట రూరల్ : బీఆర్ఎస్‌కు మద్దతుగా గ్రామాల్లో ప్రజలు ఏకం కావాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రాపురం, రామారం గ్రామాల్లో రూ. 2కోట్ల 64లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయడంతో పాటు రామారం గ్రామంలో మరో రూ. 15లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని పల్లె దవాఖానల పేరుతో గ్రామీణ ప్రాంతాలకు తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురికి మందుల కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, సర్పంచ్ సుమతినాగరాజు, సుమన్, మాలి అనంతరెడ్డికవిత, నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : బీఆర్ఎస్ పాలనలో ఆలయాలకు పూర్వ వైభవం వచ్చిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మున్యానాయక్ తండాలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠ, కోదండరాముని విగ్రహం, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధరావతు కుమారి బాబు నాయక్, జెడ్పీటీసీ భుక్యా సంజీవ్‌నాయక్, వైస్ ఎంపీపీ జీవన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, వైవీ, సర్పంచ్ బీకారు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గానికి మంత్రి అభినందనలు

సూర్యాపేట : సూర్యాపేట ఎరుకల సంఘం నూతన పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన మొగిలి రాములును రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సోమవారం క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపురం వెంకన్న, జిల్లా అధ్యక్షుడు నల్లగొండ వీరన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పూల దుర్గాప్రసాద్, టౌన్ అధ్యక్షుడు మొగిలి రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ రాజు, జిల్లా కార్యదర్శి మాతకాని మధు, జిల్లా నాయకులు మొగిలి దశరథ, మొగిలి వెంకన్న, కాటమరాజు, కోనేటి కృష్ణ, కండ్లు వీరయ్య, పెంట ఎర్రయ్య, శంకర్ పాల్గొన్నారు.



చివ్వెంల : మున్యానాయక్ తండాలో బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకల్లో పాల్గొన్న మంత్రి జగదీశ్‌రెడ్డి



సూర్యాపేట రూరల్ : సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



సూర్యాపేట : ఎరుకల సంఘం నూతన కమిటీని అభినందిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

న్యాయమైన వాటా సాధనకు ఉద్యమిస్తాం



మాట్లాడుతున్న కుంట్ల ధర్మార్జున్

భానుపురి : కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా సాధన కోసం ఉద్యమం తీవ్రం చేస్తామని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధర్మార్జున్ అన్నారు. కృష్ణాజలాల్లో తెలంగాణ వాటా సాధన, తెలంగాణ విభజన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం నాయకత్వంలో చేపట్టిన మౌనదీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్‌కు రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ప్రధానంగా తయారయ్యాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మాండ్ర మల్లయ్య, నారబోయిన కిరణ్, వినయ్ గౌడ్, సూర్యనారాయణ, యాకూబ్ రెడ్డి, మట్ట నగేష్, బచ్చలకూరి గోపి, నెమ్మాది భిక్షం, ఖలీల్, భిక్షం, రంగా తదితరులు పాల్గొన్నారు.

పిల్లలమర్రి శివాలయాల నూతన కమిటీ ఎన్నిక



సూర్యాపేట రూరల్ : నూతన కమిటీకి నియామకపత్రం అందజేస్తున్న వల్లాల సైదులు

సూర్యాపేట రూరల్ : పిల్లలమర్రి శివాలయాల కమిటీ నూతన చైర్మన్‌గా జెర్రిపోతుల భిక్షంగౌడ్‌ను సోమవారం దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముందుగా ఇప్పటివరకు చైర్మన్‌గా కొనసాగిన వల్లాల సైదులు యాదవ్ ఆధ్వర్యంలో దేవాలయాల్లో హుండీ లెక్కించారు. రెండు సంవత్సరాల లెక్కలు చదివి వినిపించారు. డైరెక్టర్లుగా షేక్ జానిమియా, చెరుకుపల్లి ఉపేందర్, సట్టు సాయి, మండలి నాగయ్య ఎన్నికయ్యారు. కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్ ఎన్నిక తీర్మాన పత్రాన్ని చైర్మన్ జెర్రిపోతుల భిక్షంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్‌లు వల్లాల సైదులు, రాపర్తి సైదులు, కోడి నాగరాజు, ఉల్లెందుల సైదులు, దాసరి శంకర్, బంగారి నరేష్, చింత నవీన్, ఉల్లెంల సైదులు తదితరులు పాల్గొన్నారు.



నాగారం : ఎన్నికైన కాంగ్రెస్ కమిటీ సభ్యులు

కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

నాగారం : ఫణిగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్యయాదవ్, మాజీ ఎంపీటీసీ నాతి పద్మవీరమల్లు ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా కసిరెడ్డి రాంరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మందుల వెంకన్న, ఉపాధ్యక్షులుగా రావుల లింగయ్య, ప్రధాన కార్యదర్శులుగా రఫీ, లింగయ్య, కోశాధికారిగా జూలూరి జనార్దన్, కార్యవర్గ సభ్యులుగా కల్లెట్లపల్లి రమేష్, వల్లాల రామయ్య, వెంకన్న, రాములు, గట్టు శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు అవిలయ్య, రావుల సత్తయ్య, బత్తుల కర్ణాకర్, వల్లాల భానుప్రసాద్, యాట భాస్కర్, నాతి వెంకన్న, కృష్ణమూర్తి, రవి, నాగరాజు, బాషమల్ల సందీప్, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షల పరిశీలన



కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ హర్షవర్ధన్

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో జరుగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె. హర్షవర్ధన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకొని ఉచితంగా మందులు, అద్దాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ చినపాక మణిరత్నం, సీహెచ్‌ఓ చరణ్, ఏఎన్ఎంలు సైదమ్మ, శకుంతల ఆప్తమాలజిస్ట్ ఎ. వేణు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

తుంగతుర్తి : గానుగుబండ గ్రామంలో సీసీరోడ్డు పనులను డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జాతీయ ఉపాధిహామీ పథకం కింద రూ.20లక్షలతో గ్రామంలో సీసీరోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములు, ఉపసర్పంచ్ పరమేష్, రమేష్, దుర్గయ్య, శ్రీహరి, శ్రీనివాస్, సూర్యప్రకాశ్, నాగమ్మ, లింగమ్మ, చంద్రయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న డీసీసీబీ డైరెక్టర్